పద్మారావుగౌడ్‌కే పద్మశాలీల మద్దతు

బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతు ప్రకటిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

సికింద్రాబాద్,నవంబర్18: సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ కు వివిధ వర్గాల నుంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో శనివారం సికింద్రాబాద్ పద్మశాలి సంఘం పద్మారావుగౌడ్‌కు మద్దతును ప్రకటించింది. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్ల పరిధులలో తమ అనుబంధ సంఘాలు బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు అనుకూలంగా మద్దతును ఇయ్యనిన్నుట్లు సంఘం అధ్యక్షుడు ఒడియన్ శ్రీనివాస్, కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీకాంత్, నేతలు మంద జగన్, చింతకింది మల్లేశ్ లు తెలిపారు. పద్మారావు గౌడ్ భారీ ఆధిక్యతతో విజయం సాధించేందుకు తమ సంఘం సహకరిస్తుందని అన్నారు. కాగా పద్మశాలి సంఘం తనకు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానించడం పట్ల పద్మారావు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మధుమేహ సమస్యలపై నేడు అవగాహన

సికింద్రాబాద్,నవంబర్18: మధుమేహ నివారణ దినోత్సవం సందర్భంగా వారాసిగూడలోని సుజాత ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం 12వ ఉచిత మధుమేహ సమస్యల అవగాహన శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ గోలిశ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఉచిత చెకప్‌లు, సాధారణ ఫండస్ పరీక్షలు చేస్తామన్నారు. డైట్ కౌన్సెలింగ్‌లతో పాటు వైద్య సలహాలు ఉచితంగా ఇస్తామన్నారు. డయాబెటిక్ పేషెంట్స్‌కు అన్ని విధాలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు ఈ శిబిరం ఉంటుందన్నారు. పాస్టింగ్, పోస్ట్ లంచ్ పరీక్షలు ఉన్నాయని ఈ అవకాశాన్ని షుగర్ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 040-27090396 నంబర్‌లలో సంప్రదించాలన్నారు.

మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు

పద్మారావుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి

- బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- అడ్డగుట్ట, మైలార్‌గడ్డలో రోడ్ షోలో మంత్రి కేటీఆర్

సికింద్రాబాద్ జోన్ బృందం,నవంబర్18: నేడు వరల్డ్ కప్ ఉంది.. ఇండియా కప్ గెలవాలే.. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ రోడ్డు షో సందర్భంగా అడ్డగుట్ట,మైలార్‌గడ్డలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌తో కలసి మాట్లాడారు. మీకు తెలుసు.. తొమ్మిదిన్నరేండ్ల కింద తెలంగాణ వచ్చినప్పుడు ఎన్నెన్ని బద్నాంలు పెట్టిండ్రు, ఎన్నెన్ని మాటలు మాట్లాడిండ్లు అందిరికీ యాదికుండాలే, తెలంగాణ వస్తే పంచాయతీలు అయితాయి.. తెలంగాణ వస్తే కరెంటు ఉండదు, పెట్టుబడులు పోతాయి.. చాలామంది చాలా మాట్లాడిన మాటలు ఏమైనవన్నారు. ఈ తొమ్మిదిన్నరేండ్లలోనే కేసీఆర్ నాయకత్వంలోనే దేశంలో ఒక అగ్రశ్రేణి రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిన మాటవాస్తవం కాదా అని పేర్కొన్నారు. ఇదే అడ్డగుట్ట, తార్నాక, బౌద్ధనగర్, సీతాఫల్ మండి, మెట్టుగూడ ప్రాంతాలలో కరెంటు సమస్య ఎలా ఉండేదో ఒక్కసారి గర్తు చేసుకోవాలన్నారు. పవర్ హాలీడే వల్ల ఏ ఇంట్లో కూడా ఇన్వర్టర్, జనరేటర్ లేకుండా ఇండ్లు, అపార్ట్‌మెంట్, దుకాణం కానీ నడవని పరిస్థితి ఉండేదన్నారు. కాంగ్రెసోళ్ల ప్రభుత్వం అంటేనే అనాడు వారానికి మూడు రోజులు పవర్ హాలీడే, పరిశ్రమలకు హాలీడే ఉండదన్నారు. అందుకే ప్రజలు బాగా ఆలోచించుకోవాలిఅని అన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది తానేనన్నారు. అడ్డగుట్ట నా అడ్డా అని తేల్చిచెప్పారు. ఒకప్పుడు గుట్టలుగా ఉన్న అడ్డగుట్ట నేడు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. వందల కోట్లతో నియోజకర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. తెలంగాణలో మొదటగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్‌మండిలో ఇంటర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, ప్రసన్నలక్ష్మీ, శైలజ, సుణబుతలతో పాటు పద్మారావుగౌడ్ తనయులు రామేశ్వర్‌గౌడ్, కిశోర్‌గౌడ్, కిరణ్ గౌడ్, తినేత్రగౌడ్, మోతె శోభన్‌రెడ్డి పాల్గొన్నారు.

మైలార్‌గడ్డ ఎస్‌వీఎస్ చౌరస్తాలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్,చిత్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్

మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్

26న కార్తీక వనభోజన మహోత్సవం

బంజారాహిల్స్,నవంబర్ 18: గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 26న కార్తీక వనభోజన మహోత్సవాన్ని మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నామని అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐఏఎస్ అధికారి హనుమంతరెడ్డి తెలిపారు. పంజాగుట్టలోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమంతరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్‌లో స్థిరపడిన రాయలసీమ వాసులందరూ ఎంతో సంతోషంగా జీవిస్తున్నారని, వారందరినీ ఒకతాటిపైకి తీసుకువచ్చి రాయలసీమ సాంస్కృతిక వారసత్వాన్ని గురించి వివరించడం కోసం తమ అసోసియేషన్ పనిచేస్తోందన్నారు. దీనిలో భాగంగా కార్తీక వన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా కార్తీక వనభోజన మహోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు రాఘవ, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్ చౌదరి, రఘునాథరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బద్రీనాథ్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంత్‌రెడ్డి

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Theegulla Padma Rao, R/o. H.No. 7-2-252/4, Takara Basthi, Ashok Nagar, Secunderabd.

Name of political party: **Bharat Rashtra Samithi.**

Name of Election **Telangana State Legislative Assembly**

Name of Constituency: Secunderabad (70)

I, Teegulla Padma Rao, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

S. No.	Pending Criminal Cases				Details about cases of conviction cases for conviction
	Name of court	Case No. and Status of case	section(s) of Acts concerned and brief Description of offence(s)	Name of Court & date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.
1.	-Nil-	-Nil-	-Nil-	II Metropolitan Magistrate (for) Railways, Secunderabad. Date of Order is on 23-11-2016 in C.C.No.852/2012	U/Sec.147 of Railways Act, 1989 and convicted on admission of the offence and released with due admonition U/sec.3 of the Probation of Offenders Act, 1958.

Sd/- **THEEGULLA PADMA RAO,** 70-Secunderabad Candidate